జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

రంగారెడ్డి | శుక్రవారం 10 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 283 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ఏకాదశి సూర్యోదయం: 5:32 । సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 2:01 । చంద్రాస్తమయం: 2:25 . తిథి: బహుళ ఏకాదశి రా. 1:46 వరకు, తదుపరి ద్వాదశి నక్షత్రం: భరణి ఉ. 10:06 వరకు, తదుపరి కృత్తిక యోగం: శూల రా. 2:03 వరకు, తదుపరి గండ కరణం: బవ మ. 2:51 వరకు, తదుపరి బాలవ రా. 1:46 వరకు, తదుపరి కౌలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# త్రివేణి సంగమానికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్

- ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం కన్సల్టెన్సీ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్
- డిజైన్ల పరిశీలన, నాణ్యత, భద్రత, క్రమబద్ధమైన తనిఖీ దీని బాధ్యత
- ఈపీసీ విధానంలో అభివృద్ధి పనులకు సర్కారు నిర్ణయం

**హైదరాబాద్:**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మూసీ పునరుజ్జీవంపై కీలక ముందడుగు పడింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీఎంసీ)ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మూసీ అభివృద్ధి డిజైన్ల పరిశీలన నుంచి నిర్మాణ పనుల్లో నాణ్యత, భద్రత, నిర్దిష్ట సమయపాలన, క్రమబద్ధమైన తనిఖీల వరకూ ఈ పీఎంసీదే బాధ్యత. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూసీకి రూ.4,500 కోట్ల రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చిన ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈపీసీకి సంబంధించిన చర్యలు చేపట్టాలని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్)ను ఆదేశించింది. మూసీ సుందరీకరణ తొలిదశలో మొత్తం 21 కిలోమీటర్లను అత్యంత ప్రాధాన్యత అంశంగా ఎంఆర్‌డీసీఎల్ అధికారులు తీసుకున్నారు. జోన్––1ఏ కింద హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీ, జోన్––1బీ కింద ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఈ తొలిదశ మూసీ పునరుజ్జీవానికి భూ సేకరణ మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఇందులో ఏడీబీ రుణం మినహా మిగతా రూ.2,845.12 కోట్లను హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ నుంచి రుణం రూపంలో సమీకరించనున్నారు. మూసీ, ఈసా నదుల మధ్య ఉన్న ప్రాంతం నుంచి గాంధీ సరోవర్ వరకూ ఉన్న ప్రాంతాన్ని త్రివేణి సంగమంగా అభివృద్ధి చేయాలని ప్రభు త్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేప థ్యంలో ఆయా ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు, నదీ తీరంతో కూడిన స్థిరమైన పట్ట ణాభివృద్ధి కోసం ప్రత్యేక మాస్టర్‌ప్లాన్‌ను రూ పొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఎంఆర్‌డీసీఎల్, హెచ్‌ఎండీఏ అధికారులను ఆదేశించారు. మూసీ ఫేజ్––1 పరిధి లోని కీలక ప్రాంతాలను గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఉస్మాన్‌సాగర్, నార్సింగి ఎస్టీపీ సైట్, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ భూములను పరిశీలించారు. మూసీ నదీ తీర ప్రాంత అభివృద్ధి ప్రా జెక్టు దీర్ఘకాలిక మనుగడ, పర్యావరణ సమతుల్యత, హైదరాబాద్ నగర రూపురేఖలను మా ర్చేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దేందుకు ఆయన పలు వ్యూహాత్మక సూచనలు చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, జాయింట్ ఎండీ పి.గౌతమి, జలమండలి ఎండీ కె.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ



తెలంగాణను ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

# గ్రామ పంచాయితీల సమగ్ర అభివృద్ధికి

- సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామానికి మూడు సంవత్సరాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.

# వికారాబాద్ డీపీఓలో డీఐజీ వార్షిక తనిఖీలు

రికార్డుల నిర్వహణపై కీలక సూచనలు





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 9( ప్రజా జ్యోతి):** చార్మినార్ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)ను సందర్శించారు. ఈ సందర్భంగా డీఐజీ కి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఘన స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఇటీవల పునరుద్ధరించిన ఎస్పీ ఛాంబర్‌ను ప్రారంభించి పరిశీలించారు. తదుపరి డీపీఓలోని డీసీఆర్‌బీ, డీఎస్‌బీ, డీఏఆర్, పరిపాలనా శాఖలు, రికార్డు విభాగాలు, ఆయుధాగారం తదితర విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణ, కేసుల ఫైళ్ల భద్రపరచడం, పరిపాలనా విధానాల అమలు పై అధికారులు పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ప్రతి శాఖలో రికార్డులను సమయానుకూలంగా నవీకరించడం, కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, పరిశుభ్రత, సమయపాలన పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రజల వినతులు, ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో కార్యాలయ పనితీరును మరింత మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, డీఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ వేడుకలు

## సురక్షితమైన ఆహారం – సురక్షితమైన దేశం పై ప్రతిజ్ఞ మరియు ప్యానెల్ చర్చ



**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** ఆహార భద్రతను జాతీయ బాధ్యతగా చాటి చెప్పే లక్ష్యంతో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ క్యులినరీ అసోసియేషన్స్, వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ చెఫ్స్ సొసైటీస్ అనుబంధ సంస్థ తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో నిర్వహించారు. ఈ వేడుకలను బ్యూరో డీ ఫ్రాన్స్ హెడ్ పాస్కల్ లోరియో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండేళ్ల క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు, హైదరాబాద్‌లో నా మొదటి కార్యక్రమం చెఫ్ హమీల్‌ను కలవడమే. బ్యూరో ఆఫ్ ఫ్రాన్స్ అనేది ఫ్రెంచ్ దౌత్య కార్యాలయం (ఫ్రెంచ్ కాన్సులేట్) ఒక శాఖ. నేను, హమీల్ గత వారం పర్యాటక శాఖ మంత్రిని కలిశాం. హైదరాబాద్, ఫ్రాన్స్‌లోని వివిధ నగరాల మధ్య 'బోర్డో' వంటి నగరాల మధ్య జరగబోయే విభిన్న సహకారాలపై చర్చించాం. ఇది ఫ్రాన్స్‌లో వైన్ (మద్యం) రాజధాని లాంటిది. నా యువ సహోద్యోగి హ్యూగో అప్పుడే హైదరాబాద్‌లో ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎప్పుడూ హై–టెక్నాలజీ గురించే మాట్లాడుతుంటాం, నేను అన్ని విషయాలను వ్యక్తపరచాలని అనుకుంటున్నాను. ఒకరోజు మా బాస్‌తో ఇలా అన్నాను.. మనకు చాలా ముఖ్యమైన ఆర్థిక రంగం ఒకటి ఉంది. అది పర్యాటకం, హోటల్, వంటకాలు, గ్యాస్ట్రోనమీ. నేను ఇక్కడికి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది, దీంతో నాకు ఇక్కడి స్థానిక ఆహార సంస్కృతి గురించి బాగా తెలుసు. హైదరాబాద్‌లోని అన్ని విషయాలను అన్వేషించడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇది నిజంగా ఒక అద్భుతమైన పర్యటన అన్నారు. ఈ సందర్భంగా అలయన్స్ ఫ్రాంకైజ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ హ్యూగో కావెట్ మాట్లాడుతూ ఈ నగరానికి వచ్చి రెండేళ్లు కావస్తోందన్నారు. చెఫ్‌లు, విద్యార్థులు చూపిస్తున్న అంకితభావాన్ని ప్రత్యక్షంగా చూశానన్నారు. గతంలో రీజెన్సీ కాలేజ్, తాజ్ గ్రూప్, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లభించిందన్నారు. గత ఫిబ్రవరిలో కొందరు చెఫ్‌లు ఇక్కడికి వచ్చి మాస్టర్‌క్లాస్‌లు నిర్వహించారని చెప్పారు. తాజ్ గ్రూప్‌తో చక్కటి డిన్నర్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఫ్రాన్స్ నైరుతి భాగంలో ఉన్న 'బోర్డో' నగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పారు. తెలంగాణతో మాకు పదేళ్లకు పైగా సహకార ఒప్పందం ఉందన్నారు. ఇది ఎన్నో రంగాలకు విస్తరించిందన్నారు. కుకింగ్, గ్యాస్ట్రోనమీ, వైన్ ఈవెంట్‌లు బహుశా తెలంగాణతో మాకున్న అత్యంత విజయవంతమైన సహకార ప్రాజెక్టులలో కొన్ని కావచ్చన్నారు. రాబోయే కాలంలో ఫ్రాన్స్, భారత్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు.

# ఆతిథ్య రంగంలో వినూత్న ఆలోచనలకు అపార అవకాశాలు

## రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ
## గచ్చిబౌలిలో 'లావా స్టోన్ ఫైర్ వరల్డ్' ప్రారంభం
## ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు 50 శాతం ప్రత్యేక తగ్గింపు
## రుచికరమైన వంటకాలను ఆస్వాదించే సువర్ణావకాశం





**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి)::** ఆతిథ్య రంగంలో వినూత్న ఆలోచనలకు అపార అవకాశాలు ఉన్నాయని ముఖ్య అతిథి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. లావా ఫ్లేమ్స్ రెస్టారెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్'కు చెందిన లావా స్టోన్ ఫైర్ వరల్డ్'ను ముఖ్య అతిథి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, వైఎంసీఏ, సికింద్రాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గచ్చిబౌలిలో ఉన్న జనార్థన్ హిల్స్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు దేశమంతటా ఆతిథ్య రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందన్నారు. భోజన ప్రియులు కొత్త అనుభూతులను, విభిన్న రుచులను, మరపురాని వాతావరణాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. గచ్చిబౌలిలోని ఈ లావా స్టోన్ ఫైర్ వరల్డ్ రెస్టారెంట్ ప్రత్యేకత ఏమిటంటే, వేడి చేసిన లావా రాళ్లపై ఆహారాన్ని వడ్డించడం అన్నారు. ఈ కాన్సెప్ట్ దీని ప్రత్యకత అన్నారు. దీనివల్ల ఆహారం త్వరగా చల్లారిపోదన్నారు. భోజనం ముగిసే వరకు ఆహారాన్ని వేడిగా ఉంచుతుందన్నారు. సంప్రదాయ వడ్డన పద్ధతులకు భిన్నంగా ఉంటుందమ్నారు. ప్రతి సందర్భానికి సరిపోయేలా డిజైన్ చేయబడిన ఈ రెస్టారెంట్, ఒక అద్భుతమైన ఫ్యామిలీ డైనింగ్ అనుభవాన్ని, అ లా కార్టే' మెనూను, బఫేను అందిస్తుందని చెప్పారు. చిన్నపాటి సమావేశాలు, కిట్టీ పార్టీలు, వేడుకలకు ఇది సౌకర్యంగా ఉంటుందన్నారు. లైవ్ మ్యూజిక్, వినోదాత్మక కార్యకలాపాలతో కుటుంబాలు, స్నేహితులు ప్రశాంతంగా గడపడానికి, ఒకరినొకరు కలుసుకోవడానికి, మరపురాని వంటకాలను ఆస్వాదించడానికి సరైన వేదిక అన్నారు. ఈ సందర్భంగా లండన్ గ్యాస్ట్రో కేర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ చంద్రశేఖర్ పులి మాట్లాడుతూ... విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత చాలా మంది చక్కటి వాతావరణంలో లభించే తెలుగు వంటకాల రుచిని కోరుకుంటారన్నారు. లావా స్టోన్ ఫైర్ వరల్డ్ నాణ్యత, ఆతిథ్యంతో సంప్రదాయ రుచులను అందిస్తూ ఆ కోరికను సంపూర్ణంగా నెరవేరుస్తుందన్నారు. ఈ రెస్టారెంట్‌లోని ఆహ్లాదకరమైన వాతావరణం మరపురాని భోజన అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఇక్కడి ఓపెన్ కిచెన్ పూర్తి పారదర్శకతతో ఉందన్నారు. ప్రతి భోజనం స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో తయారవుతుందనే నమ్మకాన్ని అతిథులకు కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా లావా ఫ్లేమ్స్ రెస్టారెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్' డైరెక్టర్లు రాజు గడ్డం, హరిత, సుమంత్ ఉల్లెంగల మాట్లాడుతూ... అత్యుత్తమ ఆహారం, వినూత్నమైన డైనింగ్ అనుభవం, నాణ్యమైన సర్వీస్ ద్వారా లావా స్టోన్ ఫైర్ వరల్డ్'ను నగరంలో అగ్రగామి ప్రీమియం బఫెట్ గమ్యస్థానాలలో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు బఫెట్ డైనింగ్‌పై 50 శాతం తగ్గింపు కలదన్నారు. 21 నుంచి 31వ తేదీ వరకు 25 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. పరిమిత కాలం అందుబాటులో ఉండే ఈ ఆఫర్ల ద్వారా కస్టమర్లు అత్యంత తక్కువ ధరలకే ప్రీమియం బఫెట్‌ను ఆస్వాదించాల్సిందిగా కోరారు.

# విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బంద్ విజయవంతం చేయాలి

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు
## మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య




**కూకట్ పల్లి, జూలై 09 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యార్థుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు రేపు చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, విద్యను రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుగా కాకుండా లాభాల కోసం నడిచే వ్యాపారంగా మార్చడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వేలాది అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల హాస్టళ్లలో నాసిరకం భోజనం, తాగునీటి కొరత, పారిశుద్ధ్య సమస్యలు, భద్రతా లోపాలు, సరిపడా వసతి లేకపోవడం వంటి సమస్యలు నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. పేద కుటుంబాలకు ఉన్నత విద్య భారంగా మారిందని, విద్యార్థులు అప్పుల పాలవుతున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యను బలహీనపరచే చర్యలను విరమించి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, రాష్ట్ర విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన ఈ బంద్ ప్రజా ప్రయోజనాల కోసమేనని, అందువల్ల విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు బంద్‌ను విజయవంతం చేసి తమ సంఘీభావాన్ని తెలియజేయాలని జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య పిలుపునిచ్చారు. విద్య అనేది కొందరికి అమ్ముకునే వస్తువు కాదు... ప్రతి విద్యార్థికి అందాల్సిన రాజ్యాంగ హక్కు. ఆ హక్కు పరిరక్షణ కోసమే ఈ ఉద్యమమని ఆయన పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ దుర్గాభవాని మాత ఆలయం 16వ వార్షికోత్సవం

## అభిషేకం, హోమం, మహా హారతి, అన్నప్రసాద వితరణలో వందలాది మంది భక్తుల పాల్గొనిక





**బోయిన్ పల్లి, జూలై 09. (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ మడ్‌ఫోర్ట్‌లోని జీఈ (యుటిలిటీ) కార్యాలయ ఆవరణలో ఉన్న శ్రీ దుర్గాభవాని మాత ఆలయం 16వ వార్షికోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు హోమం, అనంతరం ఉదయం 8.30 గంటలకు మహా హారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. వార్షికోత్సవ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దుర్గాభవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో జీఈ (యుటిలిటీ) మేజర్ దేవేందర్ సింగ్, సీడబ్ల్యూ ఆర్మీ––1, ఆర్మీ––2, జీఈ సౌత్, జీఈ నార్త్‌కు చెందిన అధికారులు, ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# వందే భారతం కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా విశేష స్పందన




**హైదరాబాద్, జూలై 9 (ప్రజా జ్యోతి):** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ప్రారంభించిన 'వందే భారతం' కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు అమెరికా, యూకే, యూఏఈ, కెనడా తదితర దేశాల నుంచి దరఖాస్తులు అందినట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నాలజీ, కృత్రిమ మేధ(ఏఐ), డీప్‌టెక్ విభాగాల్లో అత్యధిక దరఖాస్తులు నమోదైనట్లు చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలు, గ్రామీణ ఆవిష్కర్తలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న యువత పెద్దఎత్తున పాల్గొన్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 19 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. 'వందే భారతం' ఒక పోటీ మాత్రమే కాదని, భారతదేశ భవిష్యత్తును మార్చే ఆలోచనలకు వేదిక అని గౌతమ్ అదానీ అన్నారు. దేశం నలుమూలలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా లభించిన స్పందన తమ విశ్వాసాన్ని మరింత బలపరిచిందని తెలిపారు. ప్రతి ఆవిష్కర్తకు సరైన అవకాశం, మార్గదర్శకత్వం అందించి వారి ఆలోచనలను విజయవంతమైన ఆవిష్కరణలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# వైద్యుడి అనుమతులు లేకుండా మత్తు మందుల విక్రయాలు



**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** ముషిరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో డాక్టర్ ఇచ్చె మందుల చీటి లేకుండా మత్తు మందు బిల్లలను అమ్మకాలు జరుపుతున్న ముమ్మడి నవీన్ (38) అనే వ్యక్తిని ఎస్టీఎఫ్ సీ టీమ్ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి దాడి చేసి పట్టుకున్నారు. రూ. 50 మందు గోళీలను రూ. 500 అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడని సీఐ తెలిపారు. ఎన్‌డీపీఎస్ కింద ఉన్న ఈ మందుల డాక్టర్ ఇచ్చె మందుల చీటి లేకుండా అమ్మకాలు జరుపువద్దనే నిబంధన ఉన్న కూడ ఇంట్లో పెట్టుకొని ఎలాంటి మందుల చీటి లేకుండా అమ్మకాలు జరుపుతున్న నవీన్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి మూడు రకాల మత్తు మందులనుఎ 825 టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని, టాబ్లెట్లను ముషిరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

# వెంకట సాయి నగర్ కు సీసీ రోడ్లు మంజూరు చేయండి

## కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 9, (ప్రజాజ్యోతి):** రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు విజయేందర్ రెడ్డి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీసీ రోడ్ల మంజూరు కోసం కమిషనర్‌కు అందించిన సిఫార్సు లేఖలను కూడా కమిషనర్‌కు అందజేశారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణమే అత్యవసర అవసరంగా మారిందని వివరించారు. వర్షాకాలంలో బురద, దుమ్ము కారణంగా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టి వెంకట సాయి నగర్ కాలనీ అంతటా సీసీ రోడ్ల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్త ఐఏఎస్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు , వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి కాలనీ కమిటీ సభ్యులు , కాలనీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది:

## గూర్ల తిరుమలేష్



**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది,ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలి,స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గూర్ల తిరుమలేష్ తెలిపారు. గురువారం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో ఇంటింటికి బిఎల్ఓ పత్రాలతో పాట తిరిగి తిరిగి ఇచ్చే ఎస్ ఐ ఆర్ పత్రాలను కూడా ఆయన పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బూత్ లెవల్ అధికారులు తో మాట్లాడి,ఓటరు నమోదు ఫారాలు పూర్తిగా పరిశీలించి,ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన వివరాలతో నింపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించి, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును నమోదు చేసుకునేలా అధికారులు పారదర్శకంగా,సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొంటూ,ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని గూర్ల తిరుమలేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 09(ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నాగోల్ సర్కిల్ 11 పరిధిలోని కుంట్లూరు గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు,అనర్హుల తొలగింపు,వంటి ప్రక్రియను పారదర్శకంగా వేగంగా పూర్తి చేసేందుకు 8 వార్డుల్లో 16 బూత్ లకు చెందిన ఓటర్ల కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం ఫారాలను పూర్తి చేసిన అనంతరం వాటిని తిరిగి స్వీకరించడం కోసం16 మంది బిఎల్ఓలు ఇక్కడ తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న బిఎల్ఓ లకు, ఎన్యుమరేషన్ ఫారాల కోసం వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా కుర్చీలు టేబుల్స్ టెంట్ తదితర సామాగ్రిని మాజీ కో ఆప్షన్ మెంబర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామ విజయ్ శేఖర్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ జోర్కా శ్రీరాములతో కలసి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ఓటర్లందరూ ఇక్కడ ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకొని ఎలాంటి తప్పులు లేకుండా సరైన వివరాలను అందించి తిరిగి బిఎల్ఓ లకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపే క్రమంలో ఓటర్లకు ఏమైనా సందేహాలు ఉంటే బిఎల్ఓ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈనెల 24 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు బిఎల్వోలు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.8 వార్డులకు సంబంధించిన16 బూత్ ల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాక్బాల్ క్రీడాకారుడు గోపాల్ యాదవ్ కు ఎమ్మెల్యేల ఘన సత్కారం





**మేడ్చల్, జూలై 9 (ప్రజాజ్యోతి):** దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు విజయానికి విశేషంగా కృషి చేసి దేశానికి కీర్తి తీసుకొచ్చిన మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన జాతీయ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్‌ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి విజయంలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ యువత క్రీడల్లో రాణిస్తూ దేశానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. గోపాల్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించి, ఆయన క్రీడా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో కోచ్ లక్ష్మణ్, మాజీ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్,మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రఘు, మాజీ వార్డు సభ్యులు కొల్ల వెంకటేష్, శేఖర్ రెడ్డి, యువకులు లక్ష్మణ్ యాదవ్,అనిల్ యాదవ్, పరమేశ్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఉపశమనం కల్పించడమే ధ్యేయం

తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

కొత్తూరులో శ్రీ లక్ష్మీనరసింహ ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం

డాక్టర్ మాధురికి ప్రత్యేక శుభాకాంక్షలు




**కొత్తూర్ జులై 09 (ప్రజా జ్యోతి)** వచ్చిన రోగుల్లో ప్రత్యేకంగా ఫిజియోథెరపీ అవసరమైన వృద్ధులకు,పిల్లలకు,మహిళలకు వైద్య సేవలను నిర్వహించి ఉపశమనం కల్పించడమే ధ్యేయం అని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.గురువారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పెంజర్ల రోడ్ లో శ్రీ లక్ష్మీనరసింహ విజయోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్,మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, నాయకులు కటిక రాజు, పరంధాములు గౌడ్,మేకల రాఘవేందర్ యాదవ్,డ్రైవర్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవం

శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి, జూలై 09 (ప్రజా జ్యోతి) :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపైన ఉండాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని గాయత్రినగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో కొలువైన శ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, ఆలయ పాలకవర్గ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బండి రమేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, వేముల సత్యం, మస్తాన్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శోభన కాలనీ ఆటో స్టాండ్ వద్ద కూలిన చెట్టును తొలగించిన డిఆర్ఎఫ్ టీం

మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో తక్షణ చర్యలు





**బాలానగర్, జూలై 09 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ శోభన కాలనీలోని ఆటో స్టాండ్ వద్ద పెద్ద చెట్టు కుంగిపోయి రోడ్డుపై అడ్డంగా పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ విషయాన్ని స్థానిక ఆటో యూనియన్ నాయకులు ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే డిఆర్ఎఫ్ టీంకు ఫిర్యాదు చేసి స్పందించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ చొరవతో డిఆర్ఎఫ్ టీం వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చెట్టు కొమ్మలను తొలగించడంతో ట్రాఫిక్ యథావిధిగా పునరుద్ధరించబడింది. ఈ సహాయానికి గాను స్థానిక ఆటో స్టాండ్ నాయకులు, స్థానికులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సలావుద్దీన్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

# రామంతపూర్‌లో “లిమిట్లేస్ స్ట్రెంత్ జిమ్” ప్రారంభం

ముఖ్యఅతిథి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,జూలై 9,(ప్రజాజ్యోతి):** రామంతపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లిమిట్లేస్ స్ట్రెంత్ జిమ్ నిర్వాహకులు సాయి ,మిత్రుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ ఘనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ, యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో జిమ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి యువకుడు శారీరక దృఢత్వం తో పాటు క్రమశిక్షణను కూడా పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. జిమ్ నిర్వాహకులు సాయి వారి బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ జిమ్ రామంతపూర్ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని అభిలషించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర భాస్కర్ ఎండీ అక్రమ్, ఎండీ ఇమ్రాన్, రఘువీర్ రెడ్డి, కేబుల్ అశోక్, ఎండీ నయీమ్, ఎండీ షకీల్, ఎండీ మతిన్, సూరి,ముత్యాల ప్రశాంత్, రాజు,సూర్య, ఐకాన్, ఎన్ ఎస్ యూ ఐ,సాయి ఎండీ జహంగీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# బుల్లెట్ జోన్ ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూలై 9,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ శ్రీరామ కాలనీ లో బుల్లెట్ జోన్ ను ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. గురువారం జరిగిన బుల్లెట్ జోన్ ప్రారంభోత్సవానికి రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమం లో యజమాన్యులు, మస్తాన్ హుస్సేన్,సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగి మహేష్, ఉప్పోజి మధు చారి, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, కన్నమైన నరేష్ ముదిరాజ్, బజార్ నవీన్ గౌడ్, ఇతరులు పాల్గొన్నారు,

# బాలానగర్ డివిజన్‌లో ఉచిత కుట్టు మెషిన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూలై 09 (ప్రజా జ్యోతి)** :మహిళలు ఆర్థిక రంగంలో ఎదగాలంటే స్వయం ఉపాధిని ఎంచుకోవాలని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తమ సొంత నిధులతో ఆడపడుచుల స్వయం ఉపాధి కోసం రాజు కాలనీలోని గాంధీబొమ్మ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత కుట్టు మెషిన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారికి అందుతున్న శిక్షణ వివరాలను తెలుసుకుని, నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిక్షణను పూర్తిచేసిన ప్రతి మహిళకు సర్టిఫికెట్‌తో పాటు ఉచితంగా కుట్టు మెషిన్ అందజేయడం జరుగుతుందని, అలాగే వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూడా ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణను పూర్తిగా నేర్చుకొని, ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల సాధికారత, ఉపాధి కల్పనే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# నాగోల్ లో ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పరిశీలించిన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 09(ప్రజాజ్యోతి)** నాగోల్ లోని విజయ గార్డెన్ కాలనీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి పంపిణీ చేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ధ్రువీకరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓ సూపర్వైజర్లకు సూచించారు.ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు సకాలంలో అందజేసి క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ధ్రువీకరణ చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా పారదర్శకంగా నిర్వహించి అన్ని ప్రక్రియలను గడువులోపు పూర్తి చేసి, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో తెలిపారు.

# మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా డా. కె. ఆనంద్ బాధ్యతల స్వీకరణ

**ఉప్పల్, జులై 9,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి. నెం.293, హెచ్ఎమ్ ఌ ఎఫ్‌డబ్ల్యూ (బి) శాఖ, తేదీ: 08-07-2026 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డా. సి. ఉమా గౌరి ని పరిపాలనా కారణాల దృష్ట్యా తక్షణ ప్రభావంతో రిలీవ్ చేసి, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ సంచాలకులు, హైదరాబాద్ కార్యాలయం లో రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు. అదే ఉత్తర్వుల ప్రకారం, ప్రస్తుతం నిలోఫర్ ఆసుపత్రి, హైదరాబాద్‌లో సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ గా విధులు నిర్వహిస్తున్న డా. కె. ఆనంద్ ను మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిగా (డీఎంహెచ్ఓ) ఇన్‌చార్జిగా తక్షణ ప్రభావంతో నియమించారు. ఈ మేరకు డా. కె. ఆనంద్ నేడు మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.





అనంతరం ఆయన కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ మను చౌదరి, ఐఏఎస్ ను అదనపు కలెక్టర్ (యూఎల్‌బీ) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ ను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య, ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేస్తానని డా. కె. ఆనంద్ తెలిపారు. జిల్లాలో అమలులో ఉన్న ప్రజారోగ్య కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య పథకాలు సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.డా. కె. ఆనంద్ కు మెడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో పరిపాలనా,ప్రజారోగ్య అనుభవం ఉంది. ఆయన గతంలో మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా, మెడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ గా, అలాగే జిల్లా మాతా శిశు సంక్షేమ కార్యక్రమ ఌ నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా అధికారిగా విజయవంతంగా విధులు నిర్వహించారు. జిల్లాలోని ఆరోగ్య వ్యవస్థ, ప్రజారోగ్య కార్యక్రమాలు మాతా-శిశు సంక్షేమ సేవల అమలుపై ఆయనకు విస్తృత అవగాహన మరియు అనుభవం ఉంది.

# పాపిరెడ్డి నగర్ వీరాంజనేయ శివాలయ ఆలయంలో శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి జన్మదిన వేడుకలు

హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తన వంతు సేవలు అందించాలి

ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎవరు చెడు మార్గంలో వెళ్లకుండా ఉంటారు

పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జూలై 09 (ప్రజా జ్యోతి) :** వేంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ లో జరిగిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతులు శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి జన్మదిన వేడుకల లో ముఖ్యఅతిథిగా పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ స్థానిక నాయకులతో పాల్గొని 200 మంది మహిళ సోదరీమణులకు చీరలను, దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతులు శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఆయన జన్మదినం పురస్కరించుకొని పలు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తన వంతు సేవలు అందించాలని, ఆ యొక్క సేవలో ప్రతిఫలం వచ్చే తరానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. ప్రస్తుత సమాజంలో సేవా కార్యక్రమాలకు ఎన్నో ధార్మిక సంఘాలు సహకారం అంది స్తున్నారు. అటువంటి ధార్మిక కార్యక్రమాలను ఎన్నో సంవత్సరాలుగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి సేవలందిస్తున్నారని వారి సేవలను భావితరాలను దృష్టిలో ఉంచుకుని వారి మార్గంలో యువత సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని అయన పిలుపునిచ్చారు. బాలానగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సివి రామన్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు మహేంద్రవాడ వెంకటేశ్వర అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరు చెడు మార్గాలకు పయనించకుండా మంచి మార్గాల్లో నడుస్తారని అందువల్ల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ, సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనేవారు ఎప్పటికీ చెడు మార్గాల్లో ఉండరని అన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు సుమారు 200 మందికి పైగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కోట రాజేశ్వరి, భానుమతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, రాజ్యశ్రీ, పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, నాయకులు పోతుల రాజేందర్, చెర్ల సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి నర్సింహులు, తాటి కిరణ్, వనం ఆంజనేయులు, మాదాసు అనంత రాములు, సత్యనారాయణ, శ్రీకాంత్, లక్ష్మీ, అరుణ, సులోచన, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ

తెలంగాణను ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన "గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ --ఏ న్యూ ఇయర్ ఫర్ తెలంగాణ స్పోర్ట్స్ ఎక్సెన్స్ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రారంభించారు.ముఖ్యమంత్రి గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌ను ప్రారంభించడంతో పాటు వైఐపిఈఎస్ యు లోగో,అధికారిక వెబ్‌సైట్, ఫిజికల్ లిటరసీ మిషన్,యంగ్ ఇండియా స్పోర్ట్స్ ఫెలోషిప్,అకడమిక్ కోర్సులు ప్రారంభించారు. నేషనల్ టాలెంట్స్ ఐడిఫికేషన్ ప్రోగ్రాం పారా అథ్లెటిక్స్ ఎండీపీకేస ప్రోగ్రాం పోస్టర్‌ను ఆవిష్కరించారు.పారా అథ్లెట్ల ప్రతిభను వెలికితీసేందుకు ఆదిత్య మెహతా ఫౌండేషన్, యువజన భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మై భారత్ తో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.ఈ సందర్భంగా తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్న పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్ల వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026, నేషనల్ ఇంటర్-డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్,హాకీ ఇండియా లీగ్, ప్రపంచ పికిల్‌బాల్ లీగ్,ఆర్చరీ ప్రీమియర్ లీగ్, టెన్నిస్ ప్రీమియర్ లీగ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే తెలంగాణ స్పోర్ట్స్ కనెక్టెడ్ ఆన్ వీస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... యువతే దేశ సంపద అని పేర్కొన్నారు.గతంలో సమగ్ర క్రీడా విధానం లేకపోవడం వల్ల భారత్ ఒలింపిక్స్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిందన్నారు. పీటీ ఉష వంటి కొద్దిమంది క్రీడాకారులు మాత్రమే దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు.క్రీడలకు సమగ్ర ప్రాధాన్యం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక క్రీడా విధానాన్ని రూపొందించి,పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగాలు, నగదు ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని తెలిపారు. లక్ష్యాలను సాధించాలంటే వంద శాతం కృషి అవసరమని, రాబోయే రోజుల్లో తెలంగాణను ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చే స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. డిసెంబర్ 2028 నాటికి తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకొచ్చే ప్రతి క్రీడాకారుడి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని స్పష్టం చేశారు.భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష మాట్లాడుతూ... భారతదేశంలో బలమైన క్రీడా సంస్కృతిని నిర్మించే దిశగా తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడాకారుల విజయానికి కోచ్‌లు,శిక్షణ, క్రీడా విజ్ఞానం, వైద్య సహాయం, సంస్థాగత మద్దతు కీలకమని పేర్కొన్నారు.భౌతిక విద్య,పారా క్రీడలు, క్రీడా పరిశోధన, కోచ్‌లు, ట్రైనర్లు, స్పోర్ట్స్ సైంటిస్టులను తీర్చిదిద్దడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం సంతోషకరమన్నారు.ఈ విశ్వవిద్యాలయం దేశంలో ప్రముఖ క్రీడా విద్యా, అథ్లెటిక్ అభివృద్ధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడా దిగ్గజం పీటీ ఉష తెలంగాణకు రావడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర స్పోర్ట్స్ పాలసీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా గ్రామస్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి శిక్షణ, ప్రోత్సాహం అందిస్తోందన్నారు. తెలంగాణ నుంచి ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు సోషల్ మీడియా ప్రచారం కంటే ఆటపై దృష్టి సారించి క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, భారత బ్యాడ్మింటన్ ప్రధాన కోచ్ పుల్లెల గోపీచంద్, వై ఐ ప ఎస్ యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి. కిషోర్, ఎస్ ఏ టి జి చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రముఖ క్రీడాకారులు, ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు,కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా 'ఫార్మర్ రిజిస్ట్రీ' ఐడీ పొందాలి

తలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని



**తలకొండపల్లి,జూలై09 (ప్రజాజ్యోతి)** ప్రతి రైతు తప్పనిసరిగా 'ఫార్మర్ రిజిస్ట్రీ'లో నమోదు చేసుకుని ప్రత్యేక యూనిక్ ఫార్మర్ ఐడీ పొందాలని మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని సూచించారు.డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలంలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని ఆమె తెలిపారు.మండలంలోని ప్రతి అర్హత కలిగిన రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ప్రత్యేక యూనిక్ ఫార్మర్ ఐడీ పొందాలని పేర్కొన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి గ్రామాల వారీగా ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహిస్తూ రైతుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నిర్ణీత గడువులోగా ఈ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆమె గురువారం స్పష్టం చేశారు.రైతులు తమ ఆధార్ కార్డు,మొబైల్ నంబర్,పట్టాదార్ పాస్‌బుక్ వివరాలను సేకరించి బయోమెట్రిక్ లేదా ఓటీపీ ధృవీకరణ ద్వారా నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాలు,పెట్టుబడి సహాయం,పంటల బీమా,సబ్సిడీలు,బ్యాంకు రుణాలు తదితర సేవలు ఫార్మర్ ఐడీ ఆధారంగా అందించే విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.తలకొండపల్లి మండలంలో మొత్తం 24,066 మంది రైతులు ఉండగా,ఇప్పటివరకు 16,849 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు పూర్తి చేసుకున్నారని సూచించారు.ఇంకా మిగిలిన 7,217 మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు.మండలంలో 70 శాతం మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేయగా,30 శాతం మంది రైతులు ఇంకా నమోదు చేసుకోవాల్సి ఉందని వెంటనే రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి పొందాలని వారు సూచించారు.

# భౌరంపేట్‌లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బి ఆర్ ఎస్ నాయకులు -- ప్రతి ఓటరికి ఫారాలు అందించి పూర్తి చేయడంలో సహకరించాలని సూచన.



**కుత్బుల్లాపూర్ జులై 9(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామ వార్డ్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ లను కలిసి కార్యక్రమం అమలుపై వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు.అనంతరం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా తమ ఎస్ ఐ ఆర్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బి ఎల్ ఓ కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎస్ ఐ ఆర్ ఫారాలు తప్పనిసరిగా అందేలా చూడాలని, ఫారం నింపడంలో అవగాహన లేని వారికి బి ఎల్ ఓ లు ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయాలని సూచించారు. ప్రతి ఓటరు ఎస్ ఐ ఆర్ ఫారాన్ని పూర్తి చేసి బి ఎల్ ఓ లకు అందజేయాలని, లేనిపక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి ఓటు అమూల్యమని పేర్కొంటూ, బిఎల్ ఓ లు మరియు బి ఎల్ ఓ లు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి , భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి , మన్నె శేఖర్ ముదిరాజ్ , కటకం విరేష్ , భౌరంపేట్ సూపర్వైజర్ గౌతమ్ , బి ఎల్ ఓ లు లలిత బాయి, సరిత, రమ, నీరజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే పిఆర్సి ప్రకటించాలి: వికారాబాద్ జిల్లా పిఆర్ టియు ప్రధాన కార్యదర్శి

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం---పిఆర్ టియు మండల అధ్యక్షులు



**పరిగి, జూలై 09 (ప్రజాజ్యోతి):** ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే పిఆర్సి ని ప్రకటించాలని వికారాబాద్ జిల్లా పిఆర్ టియూ ప్రధాన కార్యదర్శి డి అమర్నాథ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పరిగి మండలంలో వివిధ పాఠశాలల్లో పిఆర్ టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్త్ స్కీమ్ కు సంబంధించిన విధి విధానాలను త్వరలో రూపొందించి ప్రభుత్వం ప్రకటించాలని, అదేవిధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిఆర్ టియు పరిగి మండల శాఖ అధ్యక్షులు డి బుగ్గయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్ టియు రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. మండల అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి రాకేష్ మాట్లాడుతూ పిఆర్ టియు రసభ్యత్వం ఒక వరం లాంటిదని పిఆర్ టియు సభ్యత్వం చేసిన ఉపాధ్యాయులకు యూనియన్ పక్షాన ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం ఉన్నదని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సి రామాంజనేయులు , ఎస్ వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచన్పల్లి శ్రీనివాస్, మధుసూదన్ , బాల్ రాజ్, జిల్లా మండల బాధ్యులు ప్రసాద్, ఇబ్రహీం, ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు ఎం గోపాల్, శంకర్, రమాపతి, శశి కళాధర్, జంప్లా, బాలయ్య తోపాటు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ జీవద్వజ సహిత రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జులై: 9 (ప్రజాజ్యోతి )** సూరారం డివిజన్ పరిధి షాపూర్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ మరియు శ్రీమతి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జీవద్వజ సహిత రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.ఈ కార్యక్రమం లో రావుల శేషగిరి,యు.ఎన్.ఆర్.సురేష్ గౌడ్,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,శ్రీకాంత్ రెడ్డి,సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్ (ప్రజాజ్యోతి) జులై :**9 కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మహాదేవపురం డివిజన్ కీ చెందిన దంపబోయిన శ్రీనివాస్ కూతురు వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## విద్యార్థి శక్తికి ప్రతీక ఏబీవీపీ

చేవెళ్లలో 78వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**చేవెళ్ల, జూలై 9 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.. 1949 జూలై 9న స్థాపితమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. విద్యార్థి హక్కుల పరిరక్షణ, జాతీయతా భావ వికాసం, నాణ్యమైన విద్య సాధన, సమాజ సేవ లక్ష్యాలతో సంస్థ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత ప్రధాన శక్తిగా నిలవాలని, విద్యార్థులు వ్యక్తిత్వ వికాసంతో పాటు జాతీయ భావన, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, శ్రీశైలం, మల్లేష్, వివేకానంద, శివ, లోకేష్, యశ్వంత్, కార్తీక్, మణిదీప్, అనిల్, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి

సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్



**కొత్తూర్ జులై 09 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు అంతా సహకరించాలని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ చెప్పారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా గురువారం నందిగామ మండలంలోని సిడి తండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఓటర్లు ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు.రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని ఆయన చెప్పారు.ఈ బి ఎల్ ఓ సంతోష, వార్డు సభ్యులు బుజ్జి శంకర్,శాంతి శ్రీను,నాయకులు లింబ్య, రవీందర్,శ్రీను,ఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు పెన్సిల్ అందించిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు శ్రీనివాస్



**బషీరాబాద్ జులై 9 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కోర్విచెడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూతురు పుట్టినరోజు సందర్భంగా కొర్విచెడ్ పాఠశాల 70 మంది విద్యార్థులకు గురువారం పెన్నులు, పెన్సిల్ పాఠశాలలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరానికి ఎదగాలని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల, గ్రామం పేరు నిలబెట్టాలని అన్నారు. నాకు తోచినటువంటి ఇటువంటి చిన్న చిన్న సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు జగదీష్, టీచర్స్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన అధికారులు





**కొడంగల్ జులై 9 ప్రజా జ్యోతి న్యూస్ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 110 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం గావించాడంతో పునర్నిర్మాణంలో భాగంగా గురువారం శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా శిలా పలకలను తనకీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు అనంతరం వారు మాట్లాడుతూ గడువులోగా ఆలయ పునర్ నిర్మాణం పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కాంట్రాక్టర్ ఆదినారాయణ, స్తపతి అడ్వైసర్ శివ నాగి రెడ్డి , స్తపతి టెంపుల్ ఆర్కిటెక్చర్ డి ఎన్ వి ప్రసాద్ , కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి ,కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందరం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సందల్ ముబారక్ ఉత్సవాలకు దర్గా పరిసరాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం

జేసీబీతో పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్



**బోయిన్ పల్లి,జూలై 09.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని హజ్రత్ సయ్యద్ నసురుద్దీన్ షా ఖాద్రీ (ఆర్.హెచ్.) దర్గా వద్ద జరగనున్న సందల్ ముబారక్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్గా పరిసరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నర్సింహ యాదవ్ గురువారం జేసీబీ సహాయంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సందల్ ముబారక్ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే నేపథ్యంలో దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని సంబంధిత వారికి సూచించారు. భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా ఉత్సవాల్లో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముద్దం నర్సింహ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా పెద్దలు అప్సర్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, ముస్తాక్ భాయ్, సయ్యద్ అమీన్, ఉస్మాన్, సయ్యద్ సలీం, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన సొంటి రెడ్డి పున్నారెడ్డి.



**కుత్బుల్లాపూర్ (ప్రజాజ్యోతి)జులై :**9 కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ గాజులరామారం సర్కిల్ కుత్బుల్లాపూర్ జోన్ సైబరాబాద్ కమిషనర్ ఏర్పాటు చేసినటువంటి కాలనీ అసోసియేషన్స్ మీటింగ్లో మీటింగ్ లో కాలనీ సమస్యల పైన కమిషనర్ ,జోనల్ కమిషనర్ కి, డిసి కి మరియు అధికారులకు దృష్టికి గాజులరామారం సర్కిల్లో గల కాలనీలలో ప్రజల పడుతున్న ఇబ్బందుల గురించి కమిషనర్ కి వివరించిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ అధ్యక్షులు పాల్గొనడం జరిగినది.

## ఉప సర్పంచ్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాడు

తీర్మానం లేకుండానే పనులు చేస్తున్నాడు

గ్రామపంచాయతీలో ఒక్క రూపాయి వాడుకోలేదు

సర్పంచ్ జై వీర్లాల్



**బషీరాబాద్ జూలై 9 ప్రజా జ్యోతి** ఉప సర్పంచ్ సతీష్ కుమార్ గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని తీర్మానం లేకుండా పనులు చేస్తున్నాడు జలాల్ పూర్ సర్పంచ్ జై వీర్లాల్ గురువారము బషీరాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జలాల్పూర్ గ్రామ ఉపసర్పంచ్ సతీష్ కుమార్ కుమార్ గ్రామంలో బోర్స్ లైట్లు వేయడానికి ఎటువంటి తీర్మానం చేయకుండానే పనులు చేయడం జరుగుతుంది, బోరు వేయడానికి ఎమ్మెల్యే ద్వారా నిధులు తీసుకువచ్చి బోర్ వేస్తున్నానని చెప్పడం జరుగుతుంది, తర్వాత గ్రామపంచాయతీ నుంచి తీర్మానం తీసుకొని నిధులు ఇవ్వాలని సర్పంచ్ కు ఒత్తిడి తేవడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీకి ఐదు లక్షలు నిధులు వస్తే వాటిలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేనని సర్పంచ్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దగ్గర రూపాయలు తీసుకొని పార్టీ పరువు పోగొడుతున్నాడని అన్నారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. 5 లక్షల సిసి రోడ్ వేసి నాసరికంగా పనులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేద్దామంటే ఉప సర్పంచ్ సతీష్ కుమార్ ప్రతి విషయంలో అడ్డు తలుగుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకరప్ప, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీకాంత్, జలాల్పూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూమి రిసర్వే అవగాహన సదస్సు

తహశీల్దార్ షాహిద బేగం



**బషీరాబాద్ జులై 9 ప్రజా జ్యోతి** భూమి రిసర్వే శుక్రవారం నవాంద్గీ రైతు వేదిక నందు ఉదయం 9-30 గంటలకు ఉంటుందని బషీరాబాద్ తహశీల్దార్ షాహిదా బేగం ఒక ప్రకటనలో తెలిపారు భూమి రీసర్వే ఉన్నందున ఇట్టి సర్వేకి సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించబడును. ఇట్టి సదస్సు కి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, తాండూర్ ఆర్డీవో రావడం జరుగుతుంది. అందరూ రైతులు ఇట్టి అవగాహన సదస్సు కి హాజరు కాగలరు.కావున ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

## ఇందిరమ్మ కమిటీ సభ్యునిపై ఆరోపణలు

నిజానిజాలు తేలిన తర్వాత పార్టీ చర్యలు తీసుకుంటుంది

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాజ వర్ధన్ రెడ్డి



**బషీరాబాద్ జులై 9 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ కమిటీ సభ్యులు జలాల్పూర్ కు చెందిన సతీష్ కుమార్ పై ఇందిర ఇళ్ల లబ్ధిదారులు నుంచి డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పూర్తిస్థాయి నిజ నిజాలు నిర్ధారించిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తగిన చర్యలు తీసుకుంటుందని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రాజా వర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు కాంగ్రెస్ ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాత బాధ్యులపై పార్టీ పరంగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎలాంటి ఆరోపణలైన వాస్తవాలు ఆధారంగానే పరిశీలిస్తామని ప్రజలు కూడా నిర్ధారణ కానీ ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకరప్ప, సర్పంచ్ జై వీర్లాల్, శ్రీను, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ సందర్శన.. విద్యార్థులతో కలిసి అల్పాహారం



**అల్వాల్ జూలై 9 ప్రజా జ్యోతి** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్ కౌకూర్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ మనూ చౌదరి గురువారం సందర్శించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత, పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఒకే కేంద్రం నుంచి నాణ్యమైన అల్పాహారం తయారు చేసి సరఫరా చేసే లక్ష్యంతో పూడూరులో స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో ఒకే విధమైన కామన్ మెనూ అమలు చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ పాఠశాలలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి కొత్త పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు లభించినట్లు వెల్లడించారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ మనూ చౌదరి తెలిపారు.

# భాగాయత్--రామంతాపూర్ భాగాయత్‌లో సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించిన ఎంఎంసీ కమిషనర్





**ఉప్పల్, జూలై 9,(ప్రజాజ్యోతి):** సీసీ రోడ్లు, వీధి దీపాలు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ప్రతిపాదనలపై సమీక్ష

ఆస్తి పన్ను అంచనాల కోసం పత్రాల పరిశీలనకు ఆదేశాలు

నాలా ఆక్రమణలు, అక్రమ పార్కింగ్ తొలగింపుపై ప్రత్యేక దృష్టి

సి డిడి వ్యర్థాల నియంత్రణకు కఠిన చర్యలు అక్రమ డంపింగ్‌పై జరిమానాలు విధించాలి

నాలా పరిసరాల్లో హరితహారం చేపట్టి పచ్చదనం పెంపొందించాలి

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, ఉప్పల్ భాగాయత్, రామంతాపూర్ భాగాయత్ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, పట్టణ ప్రణాళిక, ఆదాయ విభాగం, పట్టణ జీవవైవిధ్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీ నిర్వహించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఇంజినీరింగ్ విభాగం

ఉప్పల్ భాగాయత్, రామంతాపూర్ భాగాయత్‌లో వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉప్పల్ భాగాయత్ ఫేజ్--××లో వీధి దీపాల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని సూచించారు.

అంబర్‌పేట్ ఎస్‌టీపీ నుంచి ఉప్పల్ భాగాయత్ డి-మార్ట్ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

అంబర్‌పేట్ ఎస్‌టీపీ వద్ద "వెల్కమ్ టు ఉప్పల్ - ఎం సి " స్వాగత తోరణం ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

### రెవెన్యూ విభాగం

– ఉప్పల్ భాగాయత్, రామంతాపూర్ భాగాయత్ ప్రాంతాల్లో ఆస్తి పన్ను అంచనాలకు సంబంధించి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### టౌన్ ప్లానింగ్ విభాగం

దేవేందర్ నగర్ నాలా వెంట ఉన్న అక్రమ ఆక్రమణలు, అనధికారిక వాహన పార్కింగ్‌ను వెంటనే తొలగించి నాలా మార్గాన్ని పూర్తిగా ఖాళీ చేయాలని ఆదేశించారు.

### ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్,డబ్ల్యు,ఎం)

దేవేందర్ నగర్ నాలా పరిసరాల్లో పేరుకుపోయిన నిర్మాణ ఌ కూల్చివేత వ్యర్థాలను (సి డిడి వేస్ట్ ) తక్షణమే తొలగించాలని సూచించారు.

గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ (జీవీప్స్ )ను పూర్తిగా నిర్మూలించి, పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అక్రమంగా సి డిడి వ్యర్థాలను డంప్ చేస్తున్న వారి మూలాలను గుర్తించి కఠిన జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు.

సి డిడి వ్యర్థాలను తరలించే ట్రాక్టర్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నిబంధనలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### అర్బన్ బయోడైవర్సిటీ (యు బి డి)

దేవేందర్ నగర్ నాలా స్ట్రెచ్ రోడ్డు వెంట, ఉప్పల్ భాగాయత్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆదేశించారు.

నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

నగర అభివృద్ధి, పరిశుభ్రత, వరద నివారణ, హరిత వాతావరణ పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# అల్వాల్‌లో భారీ ర్యాలీతో 78వ ఆవిర్భావ దినోత్సవం





**అల్వాల్, జూలై 9 ప్రజా జ్యోతి** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్‌లో గురువారం భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 4,000 మంది విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, విద్యార్థి ఐక్యతను చాటే సందేశాలతో ర్యాలీ అల్వాల్ ప్రాంతంలో ఆకట్టుకుంది. అల్వాల్ చౌరస్తాలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, కళాశాలల్లో అదనపు ఫీజుల వసూలు, విద్యార్థులకు ఎదురయ్యే ఇతర సమస్యలపై ఎవరూ భయపడకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. 1949 జూలై 9న కొద్దిమంది సభ్యులతో ప్రారంభమైన నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని వారు పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుంచి అస్సాం వరకు దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సికింద్రాబాద్ నగర కార్యదర్శి పృథ్వీ, సంస్థ లక్ష్యాలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ కన్వీనర్ బాలుతో పాటు పలువురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఐక్యత, క్రమశిక్షణ, జాతీయ భావన, విద్యార్థుల సంక్షేమం పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. విద్యార్థి సమస్యల పరిష్కారంలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ాాదీవూ నాయకులు స్పష్టం చేశారు.

# అతిపెద్ద సంఘంగా పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం -జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం

## పిఆర్టియు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఉపాధ్యాయులు




**తాండూరు జులై 9 ప్రజా జ్యోతి :-** తాండూరు మండల పిఆర్టియు టిఎస్ శాఖ మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి నాయకత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంబించారు.గురువారం రోజు మండలంలోని అంతారం ప్రాథమికోన్నత పాఠశాల, చెంగోల్. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, అలాగే ప్రాథమిక పాఠశాల, గౌతాపూర్,అల్లాపూర్, మల్కాపూర్,సంగెం కలాన్, కొత్లాపూర్, కోటబాస్‌పల్లి పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, రాష్ట్ర పత్రిక సంపాదక వర్గ సభ్యుడు బాకారం జైపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ రామ్ నర్సింహా రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టూరు శ్రీనివాస్, హెరూర్ అనిల్, జిల్లా కార్యదర్శి ఎస్. రాములు, దస్తప్ప, సంతోష్ కుమార్, మండల సీనియర్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు నాగప్ప, మండల అసోసియేట్ ప్రభు, మండల కార్యదర్శి బాలరాజు,ఎన్. రమేష్ గౌడ్ తదితరులతో కలిసి సిపిఎస్ జన జాగరణ వాల్ పోస్టర్ ను ఆవిస్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. అదేవిధంగా సంఘంలో బాధ్యతగల ఉపాధ్యాయులు మరింత ఉస్సాహంతో అత్యధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేయాలని సూచించారు.ఉపాధ్యాయులందరు ఐక్యత, సంక్షేమం హక్కుల పరిరక్షణలో ్రా==ఖ పి ఆర్ టి యు టిఎస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విశేష స్పందన కనబరిచినందుకు ఉపాధ్యాయ వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు బాట

### మహర్షి విద్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య





**చేవెళ్ల జూలై 07 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు కాలానుగుణంగా నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించడంపై విద్యాసంస్థలు ప్రత్యేక దృష్టి సారించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన మహర్షి విద్యాలయ భవనాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచి, ప్రస్తుత కౌన్సిలర్ బండారు శైలజ అగిరెడ్డి, పాఠశాల చైర్మన్ చిరుమని జైపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గంలో కార్పొరేట్ స్థాయి వసతులతో విద్యాసంస్థలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులను పుస్తక విజ్ఞానానికే పరిమితం చేయకుండా వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహర్షి విద్యాలయం విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యాసంస్థలే బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నూతన భవనంలోని తరగతి గదులు, ఇతర వసతులను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, జైపాల్ రెడ్డి కరస్పాండెంట్ ప్రభాకర్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహాదేవపురంలో వైఎస్సార్ 77వ ఘనంగా జయంతి నిర్వహించిన వైఎస్సార్ సేవా సంఘం



**కుత్బుల్లాపూర్, జూలై 9:(ప్రజాజ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వైయస్ఆర్ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో మహాదేవపురంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్సార్ పేదల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర మేధావుల ఫోరం అధ్యక్షులు వై ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు జూపూడి ప్రభాకర్, ఆరే శ్యామల, కారుమూరు వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సేవా సంఘం సభ్యులు గంగిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, మల్లు సురేందర్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మురళి నాయక్, రాంభూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సీతారాం, అంజి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ అభిమానులు, జగనన్న సైనికులు పెద్ద సంఖ్యలో హాజరై డాక్టర్ వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# వికారాబాద్‌లో కారుణ్య నియామకాలు

### అర్హులకు నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్ దీపక్ తివారీ



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 9( ప్రజా జ్యోతి):** జిల్లాలో కారుణ్య నియామకాలను చేపట్టి అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఖాళీగా ఉన్న శాఖల్లో ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. రెవెన్యూ, మున్సిపల్, మిషన్ భగీరథ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ఈ నియామకాలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఫరిన్ ఖాతున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై ఇంటింటా అవగాహన



**ఉప్పల్,జూలై 9, (ప్రజాజ్యోతి) :** ఉప్పల్ బీరప్ప గడ్డ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా శ్రీనగర్ కాలనీలోని బూతు నెంబర్ 357 లో ప్రతి ఓటరుకు సబ్ కార్యక్రమం గురించి అవగాహన చేస్తూ ఇంటింటికి ఫారాలను అందజేసిన భూత్యార్రి నవీన్ గౌడ్,

## మహంకాళి బోనాలకు పటిష్ట బందోబస్తు

భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు.. సీసీ కెమెరాలతో నిఘా

సమన్వయ సమావేశంలో డీసీపీ రక్షిత మూర్తి



**బోయిన్ పల్లి,జూలై 09.(ప్రజా జ్యోతి):** వచ్చే నెలలో జరిగే సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరను పురస్కరించుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సికింద్రాబాద్ డీసీపీ రక్షిత మూర్తి తెలిపారు. గురువారం సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల జాతరకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అమ్మవారి దర్శనం కోసం రెండు ప్రత్యేక క్యూ లైన్లు, సాధారణ భక్తుల కోసం నాలుగు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని, మహిళల భద్రత కోసం షీ టీంలను ప్రత్యేకంగా మోహరిస్తామని వెల్లడించారు. జేబుదొంగలు, చోరీలకు అడ్డుకట్ట వేయడానికి మఫ్టీలో పోలీసులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, సలహాలను పరిశీలించి అవసరమైన చర్యలు వెంటనే చేపడతామని పేర్కొన్నారు. సమావేశంలో ఏసీపీలు శ్రీధర్, యాదగిరి, శ్రీనివాస్, శంకర్ రాజు, సీఐలు రవికుమార్, సురేష్, పోలీసు అధికారులు, శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి, నూతన ట్రస్టు బోర్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, జూలై 09 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ కుటుంబ సమేతంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రజిత వెంకటేష్ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. పరిగి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.
దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

## కొత్తూర్‌లో లక్ష్మీ నరసింహ ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం..

కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ శివ శంకర్ గౌడ్, సీనియర్ నేత కడంపల్లి శ్రీనివాస్ గౌడ్

ఆధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయం..

నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**నందిగామ, జూలై 09(ప్రజాజ్యోతి):** కొత్తూర్ మున్సిపాలిటీ బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ నరసింహ ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఫిజియోథెరపీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే ఇటువంటి ఆరోగ్య కేంద్రాలు మరింత అవసరమని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఫిజియోథెరపీ సెంటర్ విజయవంతంగా కొనసాగాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కొత్తూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ రిపోర్టర్ హరి జీవన్, మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహులు గౌడ్, కృష్ణ గౌడ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలి

సర్పంచ్ మారేడ్ పల్లీ నరేందర్ రెడ్డి

ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**యాచారం, జూలై 09 (ప్రజాజ్యోతి):** అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తక్కల్లపల్లి సర్పంచ్ మారేడ్ పల్లీ నరేందర్ రెడ్డి అన్నారు. తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బొజ్జ సువర్ణ అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో సువర్ణకు రూ. 44 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయింది. మంజూరైన చెక్కును సర్పంచ్ లబ్ధిదారురాలికి అందజేశారు. అనారోగ్యం బారిన పడి, ఆర్థికంగా వైద్య సేవల్ని పొందలేని పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా కొండంత అండగా నిలుస్తుందని చెప్పారు. అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడల మల్లేష్, పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎస్ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ



**బోయిన్ పల్లి,జూలై 09.(ప్రజా జ్యోతి):** మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్) ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని ఎంఈఎస్ ఉద్యోగుల ప్రతినిధి బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బీపీఎంఎస్ జాయింట్ సెక్రటరీ ఎన్. దత్తాత్రేయ, ఎం3ఎస్ కర్మచారి సంఘ్ -- సీడబ్ల్యూఈ (ఏ), సికింద్రాబాద్ సభ్యులు పాల్గొన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ పెండింగ్ సమస్యలు, సేవా పరమైన అంశాలు, సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వినతిని పరిశీలించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధి బృందం తెలిపింది. ఎంఈఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావాన్ని ప్రతినిధులు వ్యక్తం చేశారు. తమ వినతికి సమయం కేటాయించి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి ఆర్థిక సహాయం

ఆపదలో అండగా నిలవడం సామాజిక బాధ్యత

ప్రజా సేవే లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలు

సేవలతో  గుర్తింపు పొందుతున్న బిఆర్‌ఆర్ ఫౌండేషన్



**యాచారం, జూలై 09 (ప్రజాజ్యోతి):** యాచారం గ్రామ పంచాయతీ సిబ్బంది కంబాలపల్లి రామచంద్ర కుమార్తె మాధవి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ డిశ్చార్జ్  అయ్యారు.. విషయం తెలుసుకున్న బిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మానవత్వంతో స్పందించారు. ఆమె వైద్య చికిత్సకు సాయమందించేలా రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని ఆ ఫౌండేషన్ కమిటీ సభ్యుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా వారు  మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం అందుకోవడంతో మాధవి కుటుంబ సభ్యులు బూడిద రామ్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా బిఆర్‌ఆర్ ఫౌండేషన్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు.  అత్యవసర పరిస్థితుల్లో పేదలకు చేయూతనిస్తూ సమాజంలో ఫౌండేషన్ మంచి గుర్తింపు పొందుతోందని స్థానికులు తెలిపారు.

## సామల లక్ష్మీనగర్‌లో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ, అవగాహన కార్యక్రమం



**అల్వాల్, జూలై 9 ప్రజా జ్యోతి** మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్ సామల లక్ష్మీనగర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఫారాల పంపిణీతో పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలు, నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ఓటర్లు తమ పేర్ల నమోదు, మార్పులు, సవరణల కోసం అవసరమైన పత్రాల వివరాలను తెలియజేస్తూ ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు. అలాగే ఫారాలను సక్రమంగా ఎలా పూరించాలో ప్రజలకు సూచనలు అందించి, ప్రతి అర్హుడైన ఓటరు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మన గ్రామాలను..మనమే కాపాడుకుందాం

రండి కదలిరండి..ప్రభుత్వం పై పోరాటం చేద్దాం రండి

పార్టీలకతీతంగా రోజు రెండు గ్రామాలలో డంపింగ్ యార్డ్ పై పర్యటన

డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ

ఉదయం 8 గంటలకు పుల్చర్ల కుంట తాండ,వైఎం తాండలలో పర్యటన



**కొత్తూర్ జులై 09 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో రోజు రెండు గ్రామాలలో పార్టీలకతీతంగా డంపింగ్ యార్డ్ పై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో కలిసి ఊరేగింపు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. నేడు ఉదయం ఎనిమిది గంటలకు పుల్చర్ల కుంట తాండ,వైఎం తాండలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ.. మన పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నేడు ఉదయం 8 గంటలకు రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి యువజన సంఘాలు,వివిధ పార్టీల సంఘాలు,ప్రజా సంఘాలు, విద్యార్థులు,ఉద్యోగస్తులు, యువత, అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మె సత్యనారాయణ కోరారు.

# డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ మళ్లీ అరెస్ట్

**గచ్చిబౌలి ఫ్లాట్‌లో రూ. 56 లక్షల నగదు సీజ్**

**బెదిరించి రెండు ఫ్లాట్ల రిజిస్ట్రేషన్**

**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** భూకబ్జాలు, అవినీతి అక్రమాల కేసులో శేరిలింగంపల్లి మాజీ డిప్యూటీ కలెక్టర్ (తహసీల్దార్) ఏ. వంశీమోహన్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం మళ్లీ అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుతో పాటు బినామీల పేరిట భారీగా ఆస్తులు కూడబెట్టారనే పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు ఏకకాలంలో పలుచోట్ల సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి రూ. 56 లక్షల భారీ నగదుతో పాటు కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి నుంచి ఏసీబీ మెరుపు దాడులు.. శేరిలింగంపల్లి మండలంలో వంశీమోహన్ తహసీల్దార్‌గా పనిచేసిన కాలంలో పెద్ద ఎత్తున భూదందాలకు పాల్పడినట్లు ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయనపై నిఘా ఉంచిన అధికారులు, వంశీమోహన్‌తో పాటు ఆయన బినామీలుగా అనుమానిస్తున్న వారి ఇళ్లపై గురువారం తెల్లవారుజాము నుంచే ఏకకాలంలో దాడులు ప్రారంభించారు. గచ్చిబౌలిలోని వంశీమోహన్ లగ్జరీ ఫ్లాట్‌తో పాటు కూకట్‌పల్లి, మాదాపూర్, శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లోని ఆయన బినామీల ఇళ్లలో సోదాలు కొనసాగాయి. గచ్చిబౌలి ఫ్లాట్‌లో రూ. 56 లక్షల నగదు లభ్యం.. గచ్చిబౌలిలోని వంశీమోహన్ సొంత ఫ్లాట్‌లో సోదాలు నిర్వహించిన అధికారులకు భారీగా నగదు దొరకడం కలకలం రేపింది. ఎలాంటి లెక్కలు చూపని రూ. 56 లక్షల లిక్విడ్ క్యాష్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు పలు ఖరీదైన బంగారు ఆభరణాలు, విదేశీ కరెన్సీ, ప్రామిసరీ నోట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు.

బలవంతపు రిజిస్ట్రేషన్లు.. బెదిరించి ల్యాండ్ గ్రాబింగ్...
ఏసీబీ జరిపిన ప్రాథమిక విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. శేరిలింగంపల్లి పరిధిలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లను వంశీమోహన్ బాధితులను బెదిరించి, బలవంతంగా తన పేరు మీద రాయించుకున్నట్లు అధికారులు గుర్తించారు. బాధితుల నుంచి ఫిర్యాదులు.. భూ వివాదాలను పరిష్కరిస్తానని నమ్మించి, లేదా అధికార బలంతో బెదిరించి కోట్లాది రూపాయల విలువైన ల్యాండ్స్, ఫ్లాట్లను తన బినామీల పేరిట మార్పించుకున్నట్లు ఏసీబీ విచారణలో ఆధారాలు లభించాయి. బినామీల ఇళ్లలో గుట్టలుగా ఆస్తుల పత్రాలు.. వంశీమోహన్‌కు అత్యంత ఆప్తులుగా ఉన్న ఇద్దరు వ్యాపారవేత్తలు, ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇళ్లలో కూడా ఏసీబీ ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపట్టాయి. వీరంతా వంశీమోహన్ బినామీలుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. వారి ఇళ్లలో లభించిన డాక్యుమెంట్లను పరిశీలించగా.. రియల్ ఎస్టేట్ వెంచర్లలో



పెట్టుబడులు, వందల ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్స్, కమర్షియల్ స్పేస్‌లకు సంబంధించిన పత్రాలు లభ్యమయ్యాయి. వీటి మార్కెట్ విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**మళ్లీ కటకటాల్లోకి...**
గతంలోనూ ఒకసారి అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయిన వంశీమోహన్, మళ్లీ అదే తరహా అక్రమాలకు పాల్పడుతూ పట్టుబడటం రెవెన్యూ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆస్తుల తనిఖీలు పూర్తికావడంతో ఆయనను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన బినామీల బ్యాంక్ అకౌంట్లను కూడా నిలిపివేయాల్సిందిగా (ఫ్రీజ్) బ్యాంకులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో ఏసీబీ లోతుగా దర్యాప్తు చేస్తోంది.

# కంటోన్మెంట్‌కు టిపిటి బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**హైకోర్టు ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి కోర్టు హాజరు సూచన**

**మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ**

**బోయిన్ పల్లి, జూలై 09.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టిపిటి బకాయిల అంశంపై తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియాను కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినట్లు మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైకోర్టులో విచారణ జరగనున్నట్లు ఆయన వెల్లడించారు.
గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టిపిటి నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి విడుదల కోసం తాను ఇటీవల హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. దీనిపై



విచారణ చేపట్టిన హైకోర్టు రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని, తదుపరి వాయిదాలకు కూడా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి కంటోన్మెంట్ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి పనులు కొనసాగాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం



నుంచి రావాల్సిన సర్వీస్ ఛార్జీల విడుదల కోసం ఇప్పటికే పలుమార్లు ఢిల్లీలో డీజీడీఈ అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలస్యం చేయకుండా టిపిటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కంటోన్మెంట్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ నిలిచిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) పెండింగ్ గౌరవ వేతనాలు వెంటనే చెల్లించి, ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రామ పంచాయితీల సమగ్ర అభివృద్ధికి

**సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 9( ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామానికి మూడు సంవత్సరాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. గ్రామాల జనాభా, ప్రాథమిక ఆరోగ్య సేవలు, అంగన్వాడి కేంద్రాల వివరాలను సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే ఆరు మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చినట్లు, వారి మార్గదర్శకత్వంలో గ్రామాల అభివృద్ధిపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పెరుగుతున్న కుక్కల బెడదను తగ్గించేందుకు జంతు జనన నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూగర్భ జలాల సంరక్షణకు 'జలసిరి' పథకం ద్వారా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రతి పొలానికి పంట కుంటలు, ప్రతి గ్రామంలో ఊట కుంటలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశమున్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలు, వర్షాభావ పంటలు వేసేలా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నందున రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన నిధుల






పరిమితిలోనే ఖర్చు చేయాలని, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా 'స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ'లో భాగంగా వ్యర్థాలను వేరు చేసి గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకుందాం అనే గోడపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధీర్, డిపిఓ జయసుధ, డీఆర్డీఓ శ్రీనివాస్, అదనపు డీఆర్డీఓ సత్తయ్య, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హామీ నిలబెట్టుకున్న సర్పంచ్.. ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ?25,116 ఆర్థిక సాయం

**సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కరణం కీర్తి రామకృష్ణ**



**మోమిన్‌పేట్ జూలై 9 (ప్రజాజ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలంలోని కోలుకుంద గ్రామంలో గొల్ల కుమార్--పద్మ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, తెలంగాణ సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ పాల్గొని, సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గృహప్రవేశం చేసుకున్న కుటుంబానికి రూ. 25,116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం తన బాధ్యత అని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంతోషం, సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలు సొంత ఇంటిలో సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయానికి లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కరణం కీర్తి రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరణం భుజంగం, గందె సంగమేశ్వర్, గొల్ల రాజమణి, మోహన్, రవీందర్ రెడ్డి, వినయతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో సాగింది.

## మాజీ దివ్యాంగుల సంక్షేమ శాఖ

**మంత్రి కుప్పల ఈశ్వర్ కు వినతి పత్రం అందించిన**

**బీవీ హెచ్ పి ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు**





**బషీరాబాద్ జులై 9 ప్రజా జ్యోతి** గురువారం బి ఆర్ ఎస్ పార్టీ, మాత శిశుడ దివ్యాంగుల సంక్షేమ శాఖా మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ ని, హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి,వివిధ దివ్యాంగుల ప్రధాన సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు. ఈ సందర్భంగా కావలి నర్సిములు మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితిలో, ప్రత్యేకంగా దివ్యాంగుల విభాగాన్ని ఏర్పాటు చెయ్యాలని, మా దివ్యాంగుల ప్రధాన సమస్యల గురించి మాజీ మంత్రి కేటీర్, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ల దృష్టికీ తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు, అదేవిదంగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకీ వచ్చి 2 సంవత్సరాల 6 నెలలు గడుస్తున్న,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, మంత్రి దృష్టికీ తెలిపారు,బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ పెంచిన పెన్షణే వస్తుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పెన్షన్ లు, పెన్షన్ ల పెంపు జరుగలేదు, కావున ఇట్టి ప్రధాన సమస్యల విషయంలో,మా దివ్యాంగుల సమస్యలు విన్నవించడానికి మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ని కలిపించే విధంగా చూడాలని అన్నారు,అలాగే చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను కూడా తెలంగాణ భవన్ లో కలువడం జరిగింది.

## జూలై 20లోపు ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

**కలెక్టర్ దీపక్ తివారీ**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 9( ప్రజా జ్యోతి):** జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను జూలై 20లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం గూగుల్ మీట్ ద్వారా ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓ సూపర్వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు 12 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మొత్తం 4 నియోజకవర్గాల్లో ఉన్న 10,17,671 మంది ఓటర్లలో 1,20,775 మంది వివరాలు డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రతి రోజు కనీసం 10 శాతం డిజిటలైజేషన్ చేయాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఐకెపి ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏలు, బీఎల్‌ఏల సహకారం తీసుకోవాలని సూచించారు. 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, డీఆర్‌ఓ స్వర్ణలత, డీఆర్డీఓ శ్రీనివాస్, బిడబ్ల్యుఓ కాంతారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ, వికారాబాద్, కొడంగల్ తహసీల్దార్లు బి. లక్ష్మీనారాయణ, పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com